ఎప్‌సెట్ ఫలితాల్లో ప్రైవేట్ కళాశాలల సత్తా

ఖమ్మం ఎడ్యుకేషన్, మే 18: తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల్లో ఖమ్మంలోని ప్రైవేట్ కళాశాలలు సత్తాచాటాయి. రాష్ట్ర ఉన్నతాధికారులు శనివారం విడుదల చేసిన ఈ ఫలితాల్లో తమ తమ కళాశాలల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినట్లు ఆయా విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రకటించాయి. అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను ఆయా యాజమాన్యాల బాధ్యులు అభినందించారు.

శ్రీచైతన్య ప్రభంజనం..

ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులతో శ్రీచైతన్య చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య

ఎప్‌సెట్‌లో తమ విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారని శ్రీచైతన్య కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య తెలిపారు. తమ విద్యార్థులు సాయిదినేశ్‌రెడ్డి-188, అక్షయ్‌రెడ్డి-215, తుషార్‌చౌదరి-297, వర్షిత్ కౌండిన్య-321, శ్రీరామ్‌తేజ-348, నవదీప్ కిరణ్-351, సాత్విక్-387, మణిదీప్-423, శ్రీసాత్విక్-457, సింధు-481వ ర్యాంకులతో రాణించినట్లు చెప్పారు. వీరితోపాటు 500లోపు 10 ర్యాంకులు, వెయ్యిలోపు 18 ర్యాంకులు, 2 వేల లోపు 28 ర్యాంకులను తమ విద్యార్థులు సాధించినట్లు వివరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ సాయిగీతిక, డీజీఎం చేతన్ మాధుర్, డీన్ వర్మ, ఏజీఎంలు చిట్టూరి బ్రహ్మం, ప్రకాశ్, గోపాలకృష్ణ, ప్రిన్సిపాళ్లు అభినందించారు.

న్యూవిజన్ అగ్రస్థానం..

సత్తా చాటిన విద్యార్థులతో న్యూవిజన్ చైర్మన్ ప్రసాద్

ఎప్‌సెట్ ఫలితాల్లో తమ విద్యార్థులు మరోసారి జయకేతనం ఎగురవేసినట్లు న్యూవిజన్ విద్యాసంస్థల అధినేత చుంచు గోపాలకృష్ణ ప్రసాద్ తెలిపారు. తమ కళాశాల విద్యార్థి మహశ్వి-102వ ర్యాంకు, శ్రీరామ్-157, రుషిందర్‌రెడ్డి-231, కే.వర్షిత్-245, ఎం.నితిశ్‌కుమార్-409, సుష్మిత-465, సాయి లిఖిత్-492, రిదాస్రమాన్-563, రేవంత్-625, పవన్‌కుమార్-739, గోవర్ధన్‌సాయి-853, ప్రభంజన్ జాదవ్ -883వ ర్యాంకులతో సత్తా చాటినట్లు వివరించారు. ఖమ్మంలో ఏ కళాశాల కూడా సాధించని విజయాన్ని తమ విద్యార్థులు సాధించినట్లు చెప్పారు. ఇంజినీరింగ్, అగ్రికల్చర్ విభాగాల్లో తమ కళాశాల నుంచి 550 మంది హాజరుకాగా 10వేల లోపు ర్యాంకులతో 86 మంది సత్తాచాటినట్లు చెప్పారు. ప్రతిభ చూపిన విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ సీహెచ్ కార్తీక్, డైరెక్టర్ గోపీచంద్, ప్రిన్సిపాల్ బ్రహ్మచారి, శ్రీనివాసరావు అభినందించారు.

రెజొనెన్స్ అద్భుత ప్రతిభ

ర్యాంకులు సాధించిన విద్యార్థులతో రెజొనెన్స్ డైరెక్టర్లు నాగేంద్రకుమార్, శ్రీధర్‌రావు

ఎప్‌సెట్ ఫలితాల్లో తమ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని రెజొనెన్స్ కళాశాల డైరెక్టర్లు రాజా వాసిరెడ్డి నాగేంద్రకుమార్, కొండా శ్రీధర్‌రావు తెలిపారు. ఇంజినీరింగ్ విభాగంలో కిరణ్‌కుమార్‌రెడ్డి 1541, సాయిశ్రీ హర్ష-2205, యశ్వంత్-3699, జాహ్నవి రాధ-3748, అంకుష్ వర్మ-4413, అగ్రికల్చర్ విభాగంలో బీ.చంద్రికాలక్ష్మి-601, గాదె హారిక-2543, లిఖిత-4527, సాయిప్రగ్న్య-7777వ ర్యాంకులతో సత్తా చాటినట్లు వివరించారు. మరో 100 మంది విద్యార్థులు 20 వేల లోపు ర్యాంకులు సాధించినట్లు చెప్పారు. ఐఐటీ, నీట్, ఎప్‌సెట్ వంటి పోటీ పరీక్షల్లో ఘన విజయం సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపాళ్లు సతీశ్, భాస్కర్‌రెడ్డి అభినందించారు.

కృష్ణవేణి విజయఢంకా..

ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో కృష్ణవేణి కళాశాల చైర్మన్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు

తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల్లో తమ విద్యార్థులు విజయఢంకా మోగించారని కృష్ణవేణి కళాశాల కళాశాల అధినేత యార్లగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు. తమ విద్యార్థులు ఎన్.భరత్‌తేజ-162, భరత్ వంశీ-862, స్వాతి-1260, గీతిక-1352, ఇందు-4158, మెహెక్ తబుస్సుమ్-4380, ప్రవల్లిక-5327, లక్ష్మి-5788, కోమలి-6686వ ర్యాంకులు సాధించినట్లు వివరించారు. 20 మందికిపైగా విద్యార్థులు 10 వేల లోపు ర్యాంకులతో సత్తా చాటినట్లు తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు గొల్లపూడి జగదీశ్, మాచవరపు కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ గుర్రం రాంచందర్‌రావు, ఇన్‌చార్జి వంశీకృష్ణ, ఏవో నిరంజన్‌కుమార్, అధ్యాపకులు అభినందించారు.

హార్వెస్ట్ అగ్రపథం

ప్రతిభ చూపిన విద్యార్థులతో హార్వెస్ట్ కరస్పాండెంట్ రవిమారుత్

తెలంగాణ ఎప్‌సెట్‌లో ఫలితాల్లో తమ విద్యాసంస్థల విద్యార్థులు అగ్రపథంలో నిలిచినట్లు హార్వెస్ట్ విద్యాసంస్థల అధినేత పోపూరి రవి మారుత్ తెలిపారు. ఎంపీసీ విభాగంలో కే.ప్రణయ్‌సంజన్-684వ ర్యాంకు, చిన్మయి-695, జస్వంత్-723, రాజ్‌వర్ధన్-900, అనీశ్-1156, సాయిసంజయ్-1197, విష్ణుతేజ-1483 ర్యాంకులు, బైపీసీ విభాగంలో ప్రియతమ్-371, గోకుల్‌కిశోర్‌రెడ్డి-882, నవదీప్-984, హేమసాయి-1234వ ర్యాంకులు సాధించినట్లు వివరించారు. 24 మంది విద్యార్థులు 5 వేల లోపు ర్యాంకులు, 36 మంది 10 వేల లోపు, 54 మంది 20 వేల లోపు ర్యాంకులు సాధించినట్లు వివరించారు. క్రమశిక్షణాయుత ప్రణాళిక, నిరంతరం పర్యవేక్షణ, ప్రోత్సాహంతోనే ఇంతటి విజయం సాధించామని అన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను విద్యాసంస్థల ప్రిన్సిపాల్ రామసహాయం పార్వతిరెడ్డి అభినందించారు.

స్కూళ్ల అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

పాఠశాలల పునఃప్రారంభం నాటికి పూర్తికావాలి

అధికారుల సమీక్షలో అదనపు కలెక్టర్ సత్యప్రసాద్

పెండింగ్ పనులపై అధికారులతో సమీక్షిస్తున్న అదనపు కలెక్టర్ సత్యప్రసాద్

మామిళ్లగూడెం, మే 18: 'అమ్మ' ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనుల్లో వేగం పెంచి పాఠశాలల పునః ప్రారంభంలోగా వాటిని పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ బీ.సత్యప్రసాద్ సూచించారు. ఆయా పాఠశాలల అభివృద్ధి పనుల పురోగతిపై విద్య, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో ఐడీవోసీలో శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం కింద 753 పాఠశాలల్లో రూ. 2138 లక్షల అంచనా వ్యయంతో పనులు చేపట్టినట్లు తెలిపారు. పనుల పూర్తి కోసం రూ.518.5 లక్షలను అడ్వాన్స్‌గా చెల్లించామన్నారు. ఇందులో 651 పాఠశాలల్లో పనులు గ్రౌండింగ్ చేశామని, 226 పాఠశాలల్లో పనులు పూర్తి చేశామని, 425 పాఠశాలల్లో పనులు పురోగతిలో ఉన్నాయని, 102 పాఠశాలల్లో పనులు ఇంకా ప్రారంభం కాలేదని వివరించారు. ఆయా పనులపై రోజువారీగా పర్యవేక్షించి సమస్యలను పరిష్కరించి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు వినోద్, చంద్రమౌళీశ్వరరావు, సోమశేఖరశర్మ, వెంకటరెడ్డి, శ్రీనివాస్, నాగేషు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సజావుగా జరగాలి

అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ అధికారులకు సూచించారు. జీరో ఎర్రర్‌తో ఎన్నికల విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. పీవోలు, ఏపీవోలకు శిక్షణ ఇచ్చే అసెంబ్లీ సెగ్మెంట్ల మాస్టర్ శిక్షకులకు ఖమ్మం ఐడీవోసీలో శనివారం ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు బ్యాలెట్ పేపర్ ద్వారా చేపడుతున్నందున ఈ పోలింగ్‌పై పీవోలు, ఏపీవోలకు మాస్టర్ శిక్షకులు స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు శిక్షణ ఇచ్చారు. జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులు కే.శ్రీరామ్, మదన్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలపై సమీక్షిస్తున్న అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్

రాజారం గొర్రెల యజమానులకు రూ.2 లక్షల సాయం

పదవిలో ఉన్నా లేకున్నా.. కష్టాల్లో ఉన్న వారికి అండగా 'కందాల'

బాధితులతో ఫోన్లో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి

తిరుమలాయపాలెం, మే 18: తాను పదవిలో ఉన్నా లేకున్నా.. కష్టాల్లో ఉన్న వారికి మాత్రం పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి ఎప్పుడూ అండగా నిలుస్తున్నారు మండలంలోని రాజారంలో కలుపు మందు స్ప్రేచేసిన చేనులో మేతమేసిన 100 గొర్రెలు శుక్రవారం మృతిచెందిన విషయం విదితమే. ఈ విషయం గురించి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కందాల.. గొర్రెల యజమానులతో శనివారం వీడియోకాల్‌లో మాట్లాడారు. అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు. తక్షణ సహాయంలో భాగంగా గొర్రెల యజమానులకు రూ.2 లక్షల సాయం ప్రకటించారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి బాధితులకు నష్టపరిహారం వచ్చేలా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. మాజీ సర్పంచ్ బానాల మధుసూదన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాలిసెట్ ఎంట్రన్స్‌కు సర్వం సిద్ధం

మధిర, మే 18 : ఈ నెల 24న జరుగనున్న పాలిసెట్-2024 ఎంట్రన్స్‌కు మధిర టీవీఎం ఉన్నత పాఠశాల, సీపీఎస్ ఉన్నత పాఠశాలలు ఎంపిక చేసినట్లు మధిర ఖాజీపురం పాలిటెక్నిక్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మల్యాల రామస్వామి తెలిపారు. శనివారం పరీక్షా కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష ఉంటుందని, విద్యార్థులందరూ గంట ముందుగానే చేరుకోవాలని సూచించారు. ఎంఈవో ప్రభాకర్, పాలిసెట్ ఎంట్రన్స్ పరిశీలకులు సురేందర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రామస్వామి

విదేశీ విద్య ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలి : కలెక్టర్

మామిళ్లగూడెం, మే 18: విదేశాల్లో చదివే జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థులు 2024-25 విద్యా సంవత్సరంలో ఉపకార వేతనాల కోసం మే 31లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విదేశాల్లో మాస్టర్స్‌స్థాయి పీహెచ్‌డీ, పోస్ట్ డాక్టోరల్ రీసెర్చ్ ప్రోగ్రాంలో చదవాలనుకునే గిరిజన విద్యార్థులు ఈ పథకానికి అర్హులని అన్నారు. ఎంపికైన గిరిజన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా ఉపకార వేతనాలు అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన అర్హులైన గిరిజన విద్యార్థులు ఈ నెల 31లోగా https://overseas.tribal.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **మొక్క రేణుక** W/o : **మురళీకృష్ణ, వయస్సు :** 38సం॥లు, వృత్తి : గృహిణి, **నివాసం :** ఇ.నెం. 7-39, పూసలపాడు గ్రామం, వైరా మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ వైరా సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా పరిషత్ వైరా మండల పరిషత్ సిరిపురం (కె.జి) గ్రామపంచాయితీలో చేరిన పూసలపాడు గ్రామ రెవిన్యూకు చెందిన గౌండ్లపాలెం గ్రామంలో గల నివేశన స్థలము విస్తీర్ణము : 240-00 చ॥గ॥ ఇందుకు సరియగు 200-66 చ॥మీ॥, **డాక్యుమెంట్ నెం. 3385/2023** అందు గల ఇంటి నెం. 7-39 గా గల గృహము యొక్క ఆర్‌సిసి నిర్మాణ వైశాల్యం 816-5 చ॥అ॥ అట్టి గృహము యొక్క వయస్సు 10సం॥లు వార్షిక అద్దె రూ. 24,000/- అట్టి గృహ సహిత నివేశన స్థలమునకు హద్దులు :**తూర్పు** : గ్రామపంచాయితీ రోడ్డు,**పడమర:** మొక్క మురళీకృష్ణ గారి స్థలము,**ఉత్తరం :** మొక్క నరసింహారావు గారి గృహము(7-38), **దక్షిణము :** మొక్క బ్రహ్మయ్య గారి స్థలము.

జి.హరేందర్ రెడ్డి

అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **గుడిద లాలయ్య** S/o : **పెంటయ్య (లేటు), వయస్సు:** 39సం॥లు, వృత్తి : వ్యవసాయ కూలీ, **నివాసం :** నారపనేనిపల్లి గ్రామం, వైరా మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి: ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ వైరా సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా పరిషత్ వైరా మండల పరిషత్ నారపనేనిపల్లి గ్రామ రెవిన్యూ పరిధి, నారపనేనిపల్లి గ్రామపంచాయితీ రికార్డులో చేరిన ఇంటి నెం.1-155, అసెస్మెంట్ నెంబరు : 162గా గల నివేశన స్థల విస్తీర్ణము : 260.05 చ॥గ॥ ఇందుకు సరియగు 217.42చ॥మీ॥, **డాక్యుమెంట్ నెం. 544/2024** అందు గల ఆర్‌సిసి గృహనిర్మాణ వైశాల్యం 604.5 చ॥అ॥ మరియు ఎసిసి బాత్‌రూం నిర్మాణ వైశాల్యం46.64 చ॥అ॥ గల గృహ సహిత నివేశన స్థలము నారపనేనిపల్లి గ్రామపంచాయితీ 9వ వార్డులో చేరి వున్నది. అట్టి గృహము యొక్క వయస్సు : 16సం॥లు, గృహమునకు వార్షిక అద్దె రూ. 10,000/- అట్టి గృహ సహిత నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు :** కడియాల శ్రీనివాసరావు గారి గృహము,**పడమర:** వంగ పుష్పావతి గారి గృహము,**ఉత్తరం :** శీలం శ్రీనివాసరెడ్డి గారి స్థలము, **దక్షిణము :** గ్రామపంచాయితీ రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి

అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663. NT-327714-All

★ప్రముఖ కంపెనీ BERAR FINANCE లో Recovery Agents మణుగూరు, కొత్తగూడెం బ్రాంచీలలో పనిచేయుటకు కావలెను. అర్హత : డిగ్రీ, అనుభవం : 2 వీలర్ రంగంలో Recovery/ Collection చేసిన అనుభవం కలవానరికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తి గలవారు సంప్రదించగలరు. సెల్ :8010904737 (Whatsapp) KMM

నిరుద్యోగులకు సువర్ణావకాశం

★Training and Placements ... BPO మరియు Software Companies లో నిష్ణాతులైన 15 సం॥ ల అనుభవం కలిగిన ఫ్యాకల్టీ చేత ట్రైనింగ్ ఇచ్చి ప్లేస్మెంట్ చూపించబడును. వివరాలకు సంప్రదించండి ॥. 7731948028 KMM

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

పంటలపై అవగాహన లేకపోతే రైతుకు నష్టం

లోక్యాతండాలో మాట్లాడుతున్న ఏవో వాణి

కూసుమంచి, మే 18 : రైతులకు వానకాలం సాగు చేయాల్సి పంటలు, వాటి దిగుబడులు, మార్కెటింగ్, చీడపీడలపై అవగాహన లేకుంటే నష్టపోతారని, ప్రతీ విత్తన కొనుగోలు పైన బిల్ తీసుకోవాలని, వాడిన ప్యాకెట్లు జాగ్రత్తగా చేసుకోవాలని ఏవో రామడుగు వాణి అన్నారు. శనివారం ఆమె నేలపట్ల, లోక్యాతండాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రైతులకు పలు సూచనలు చేశారు. భూసార పరీక్షలు చేయించుకోవాలని, ప్రతీ రైతు పంట నమోదు చేయించుకోవాలని కోరారు. వేసవిలో వ్యర్థాలను కాల్చకుండా ఉండాలన్నారు. ఏఈవో జైరాం, రైతులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు వేతనాలు చెల్లించాలి

సత్తుపల్లి, మే 18: ఉపాధి కూలీలకు కూలీ డబ్బులు చెల్లించడం లేదని, వెంటనే వారికి వేతనాలు చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయూ) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం బేతుపల్లిలో ఉపాధి కూలీలతో మాట్లాడుతూ ఉపాధి కూలీలకు 8 వారాలైనా కూలీ డబ్బులు ఇవ్వడం లేదని, పని ప్రదేశంలో గాయపడిన వారికి కనీసం వైద్యచికిత్స అందుబాటులో లేదని, రెండుసార్లు మస్టర్ ఫొటోలు తీయడం వల్ల కూలీల కనీసవేతనం రావడం లేదన్నారు. పనిప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గుంజా సత్యం, వరలక్ష్మి, ఎస్‌కె.రంజాన్‌బీ, హమీద్ బీ, అజయ్‌కృష్ణ, కోటమ్మ, వెంకటేశ్వరరావు, ప్రసాద్, హరిబాబు, కుమారి, రామారావు, సత్యవతి, చెన్నారావు పాల్గొన్నారు.

'న్యూలిటిల్ ఫ్లవర్ సత్తా'

వైరాటౌన్, మే 18: రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రకటించిన ఎప్‌సెట్ ఫలితాల్లో న్యూలిటిల్ ఫ్లవర్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి మెరుగైన ర్యాంకులు సాధించారు. మొదటి బ్యాచ్‌లో 61మంది విద్యార్థులకు 55 మంది అర్హత సాధించడం వైరా ప్రాంతానికి గర్వకారణమని కరస్పాండెంట్ పి.భూమేష్‌రావు తెలిపారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు కుర్రా స్వాతియా 9110, వడ్డే శ్రీముఖి 10170, బీరెల్లి వెంకటకృష్ణ 12520, చావా సుధీర్ 18000, దుగ్గినేని రమ్యశ్రీ 18900, శీలం భావన 18930 లాంటి ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ భూమేష్‌రావు మాట్లాడుతూ.. కాలేజీ మొదటి బ్యాచ్‌లోనే అద్భుతైన ఫలితాలు సాధించి జిల్లా స్థాయిలో మంచి గుర్తింపు తీసుకొచ్చారని విద్యార్థులను అభినందించారు. డైరెక్టర్ కుర్రా సుమన్, ప్రిన్సిపాల్ షాజీమ్యాథ్యూ, ఏవో నర్సింహారావు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హైవే నిర్మాణంపై రైతుల ఆందోళన

ఆందోళన చేస్తున్న రైతులు

ముదిగొండ, మే 18 : మండల కేంద్రంలోని 365ఏ జాతీయ రహదారి తమ పంట పొలాలకు దారి లేకుండా నిర్మిస్తున్నారని రైతులు శనివారం ఆదోళన చేపట్టారు. రోడ్డు నిర్మాణ పనులు ఆపి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాతీయ రహదారి 365ఏ నిర్మాణంతో తమ పొలాలకు దారి లేకుండా పోతుందన్నారు. ఎలైన్‌మెంట్ సమయంలో స్థానికుల అభిప్రాయం తీసుకోకుండా ఇప్పుడు తమ పంట పొలాలకు అడ్డుగా రోడ్డు నిర్మిస్తున్నారని అన్నారు. గతంలో ఈ విషయంపై నిర్మాణ సంస్థ మినీ అండర్‌పాస్ ఏర్పాటుతో పాటు చెరువు కట్టకు తూము ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఇప్పుడు అవేమి పట్టించుకోకుండా రోడ్డు నిర్మిస్తున్నారని వర్షాకాలంలో చెరువు నిండి వరద నీరు తమ పంట పొలాల్లోకి వచ్చి పంట నష్టపోతామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ పొలాలకు వెళ్లడానికి ఇబ్బంది లేకుండా రోడ్డు నిర్మించాలని, లేక పక్షంలో రోడ్డు నిర్మాణం జరగకుండా అడ్డుకుంటామని రైతులు హెచ్చరించారు.

ఖమ్మంలో విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలి : ఏఐఎస్ఎఫ్

సమావేశంలో మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

ఖమ్మం కమాన్‌బజార్, మే 18: విద్యాగుమ్మంగా భాసిల్లుతున్న ఖమ్మం జిల్లాలో విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మణికంఠరెడ్డి, పుట్టా లక్ష్మణ్ డిమాండ్ చేశారు. విద్యారంగంలో ఆది నుంచి పేరెన్నికగన్న ఖమ్మం పట్ల పాలకులు వివక్ష ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. ఖమ్మం సీపీఐ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యను కాషాయీకరణ చేసేందుకే నూతన జాతీయ విద్యా విధానాన్ని తెచ్చిందని ఆరోపించారు. దీనిని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం టెట్ పరీక్షా కేంద్రాల ఏర్పాటులో అభ్యర్థులను ఇబ్బందులు పెడుతుందని విమర్శించారు. సంఘం నాయకులు ఇటికాల రామకృష్ణ, సతుకు ప్రవీణ్, మడుపల్లి లక్ష్మణ్, వెంకటేశ్, మధు, శివ, చందులాల్ తదితరులు పాల్గొన్నారు.

గీతా మందిరంలో బ్రహ్మోత్సవాలు

సత్తుపల్లి టౌన్, మే 18: పట్టణంలోని శ్రీరుక్మిణి సత్యభామ సమేత పార్థసారథిస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారికి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్యులు శ్రీమాన్ ప్రతాపరం గిరిధరాచార్యులు, అర్చకుడు అమరవాది కృష్ణచైతన్యచార్యులు ఆధ్వర్యంలో కల్యాణం నిర్వహించగా పెద్దఎత్తున భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు గుడివాడ వీరరాఘువవెంకటేశ్వరరావు, ట్రస్టు చైర్మన్ కొత్తూరు రాజేశ్వరరావు, ట్రస్టు కార్యదర్శి బాల లీలాకృష్ణారావు, సభ్యులు ఏపూరి పురుషోత్తం, తాటికొండ వెంకటేశ్వరరావు, గౌరవ అధ్యక్ష, ఉపాధ్యక్షుడు కొత్తూరు ప్రభాకర్‌రావు, తిరునగిరి వెంకటనర్సయ్య, చక్రధర్, భాస్కరరావు, నరేష్, రాఘువయ్య, గుడిమెట్ల తులసీప్రసాద్, సుబ్బారావు, సత్యవతి, పుష్పావతి, శారద, సీత, లక్ష్మి, రత్నకుమారి, విజయ పాల్గొన్నారు.

నేడు మంత్రి పొంగులేటి పర్యటన

ఖమ్మం రూరల్, మే 18 : రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం మండలంలో పర్యటించనున్నట్లు మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గంటలకు మారెమ్మతల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం పల్లెగూడెం నుంచి ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు.

జమలాపురంలో ప్రత్యేక పూజలు

ఎర్రుపాలెం, మే 18 : తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునే అర్చకులు స్వామివారికి పంచామృతాలతో సర్వాంగాభిషేకం నిర్వహించారు.

నాణ్యమైన విత్తనాలను విక్రయించాలి

కారేపల్లి, మే 18: విత్తన విక్రయ వ్యాపారస్తులు రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలని కారేపల్లి రూరల్ సీఐ బి.తిరుపతిరెడ్డి అన్నారు. కారేపల్లి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్డులో ఆర్‌కె అగ్రి ప్రొడక్ట్ షాపును శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. రైతులు కోరిన విత్తనాలు మాత్రమే విక్రయించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవ్లా, మాజీ సర్పంచ్‌లు బాబు నాయక్, నాగేశ్వరరావు, రాజు కృష్ణ పాల్గొన్నారు.

పువ్వాళ్ల కుటుంబానికి పరామర్శ

సంపూర్ణమ్మను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి, మే 18: మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామానికి చెందిన పువ్వాళ్ల ఉమ తల్లి సంపూర్ణమ్మ అనారోగ్యానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి ఉమ నివాసానికి వెళ్లి సంపూర్ణమ్మను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆమె వెంట మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

మండలంలో చిరుజల్లులు

పెనుబల్లి, మే 18: మండలంలో శనివారం చిరుజల్లులతో కూడిన వర్షం కురిసింది. ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాలకు భూమి పదును కావడంతో అన్నదాతలు సాగుకు సిద్ధమవుతున్నారు.

బస్సు నుంచి జారి పడి మహిళ దుర్మరణం

అనూష (ఫైల్)

కొణిజర్ల, మే 18 : బస్సు నుంచి జారి పడి మహిళ మృతిచెందిన ఘటన ఖమ్మం జిల్లా కొణిజర్ల మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొణిజర్ల మండల పరిధిలోని పెద్దమునగాల గ్రామానికి చెందిన దూరి అనూష(26) ఖమ్మం నగరంలోని డీమార్ట్‌లో పనిచేస్తున్నది. రోజు మాదిరిగానే ఖమ్మం వెళ్లేందుకు శనివారం ఉదయం కొణిజర్లలో బస్సు ఎక్కి ఫుట్‌పాత్‌పై నిలబడింది. ఈ క్రమంలో బస్సు ఒక్కసారిగా ముందుకు కదలడంతో జారి వెనుక టైరు కిందపడడంతో అనూష అక్కడికక్కడే మృతిచెందింది. విషయం తెలుసుకున్న కొణిజర్ల ఎస్సై జే.శంకర్‌రావు ఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతురాలికి భర్త అశోక్, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

బైకును లారీ ఢీకొట్టిన ఘటనలో వ్యక్తి..

కూసుమంచి, మే 18: రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందిన ఘటన సూర్యాపేట - ఖమ్మం జాతీయ రహదారిపై కూసుమంచి మండలంలో శనివారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం..సూర్యాపేట జిల్లా కరివిరాల గ్రామానికి చెందిన దుంపటి ఉపేందర్ (34) శనివారం ఖమ్మం వచ్చి బైక్‌పై తన గ్రామానికి తిరిగి వెళ్తుండగా ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జుజ్జల్‌రావుపేట సమీపంలో ఓ లారీ వెనుక నుంచి వేగంగా ఢీకొట్టింది. దీంతో అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ప్రమాదంలో అతడి శరీర భాగాలు మాంసపు ముద్దలై రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయాయి. కూసుమంచి ఎస్సై కిరణ్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకొని ఆ శరీర భాగాలను ఎత్తించి బస్తాలో వేసి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాక్టర్ కిందపడి మహిళకు గాయాలు

సత్తుపల్లి టౌన్, మే 18: సత్తుపల్లి మండలం బుగ్గపాడు పరిధిలోని గాంధీనగర్‌కు చెందిన కూలీ బి.లక్ష్మి ట్రాక్టర్ పనికి వెళుతుంది. ఈ క్రమంలో శనివారం బుగ్గపాడు శివారులో ట్రాక్టర్ రోడ్డుపై నిలిపి ఉండగా ఆమె ఇంజన్ చెక్కపై కూర్చుని ఉంది. ఇంజన్ ఒక్కసారిగా కదలడంతో ఆమె జారి కిందపడగా ఇంజన్ వెనక్కు కదిలి ఆమె కాళ్లపైనుంచి వెళ్లడంతో గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే లక్ష్మిని 108లో సత్తుపల్లి ఆసుపత్రికి అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

కారేపల్లి, మే 18: లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులకు సత్వరమే న్యాయం జరుగుతుందని, జూన్ 8 వ తేదీన ఖమ్మం కోర్టులో జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కారేపల్లి ఎస్సై రాజారాం శనివారం కోరారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు రాజీ చేసుకునే అవకాశం కల్పించబడుతుందని, రాజీ చేసుకునే ఇరు వర్గాల వారు నేటి నుంచి సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

24 నుంచి హెచ్‌సీఏ టీ 20 క్రికెట్ టోర్నీ

ఖమ్మం సిటీ, మే 16: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేసవి క్రికెట్ శిబిరం ముగుస్తున్నందున ఈ నెల 24 నుంచి హైదరాబాద్‌లో టీ 20 క్రికెట్ టోర్నీ నిర్వహించనున్నట్లు హెచ్‌సీఏ అధ్యక్షుడు ఏ.జగన్‌మోహన్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏడు రోజులపాటు అంతర్ జిల్లాల టోర్నీ జరుగుతుందన్నారు. టోర్నీలో పాల్గొనే క్రీడాకారుల కోసం ఉప్పల్ స్టేడియంలో వసతి, భోజనంతోపాటు క్రీడాకారులు మ్యాచ్‌లు ఆడేందుకు రవాణా సౌకర్యం ఉచితంగా కల్పించనున్నట్లు వివరించారు. టోర్నీలో పాల్గొనే క్రీడాకారుల ఎంపిక ఈ నెల 21న ఉదయం 9 గంటలకు జరుగుతుందన్నారు. 25 ఏళ్లలోపు క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చేకూరి వెంకట్, జిల్లా కోఆర్డినేటర్ ఎండీ మసూద్ పాషా తెలిపారు. పూర్తి వివరాలకు 9848662125 నెంబరులో సంప్రదించాలని కోరారు.